బుగ్గలను తాకుదామనీ, తలపైని చెయ్యివేసి నిమురుదామనీ ఇల్లాంటి ఆలోచనలన్నీ ఆతని తలలో ప్రవేశించినవి. ఇట్లాంటి పాపపు ఆలోచనలు రాకుండా ఉండటానికే కళాశాలలో భగవద్గీతపాఠం చెప్పాలని పెద్దవాళ్ళు కొట్టుకొనిగోలపెట్టేది.

ఈ పిల్లవాడు ఇట్లాగ అనుకొంటూ మెల్లిగా పోతున్నాడు. ఆఅమ్మాయి దృఢసంకల్పం ఏమాత్రం తెలిసినా ఆఅబ్బాయి బతికిపొయ్యేవాడు. పాపం, విధితరుము కొని తీసికెళ్ళింది.

పైగా ఆతనికి ఏమితోచింది అంటే, 'యీసమయాన్ని జారవిడిస్తే ఈజన్మలో మళ్ళీ ఇట్లాంటి సదవకాశం దొరకదు. జన్మాంతం, తలచుకొన్నప్పుడల్లా, వళ్ళు గగుర్పాటు కలిగించే, తియ్యని తలపులనిచ్చే, సుకృతం ఏదైనా చేయదలచు కుంటే సాహసించి ఇప్పుడేచెయ్యి! సమయందాటినతరువాత అరే, ఎంత బుద్ధితక్కువ పనిచేశాను, ఆ అమ్మాయిని కౌగలించుకోవాలిసింది—పొరపాటైపోయింది, అని ఎంత ఏడ్చినా ఏమీ లాభంఉండదు.'

ఆ అబ్బాయి చాలా భయస్థుడు. పిల్లదగ్గరకు వెళ్ళి నుంచున్నాడు. ఆపిల్లను మాట్లాడిద్దామనుకొన్నాడు. కాని నోరు పెగలలేదు.

ఆ అమ్మాయి ఏమీఎరుగనట్టు అటుతిరిగేఉంది. ఇటు చూడనైనాలేదు. యీ అబ్బాయికి ధైర్యంలేదు. ఆ అమ్మాయితో 'ఓపిల్లా, ఇటుతిరుగూ'యని అనటానికి. ఇల్లాంటి దుర్భరమైనస్థితి వచ్చింది పాపం ఆ అబ్బాయికి.

ఆ ఒక్కమాటేకాదు. ఆపిల్ల అన్నీ మరిచిపోయింది. తనఒళ్ళు తనకే తెలియని స్థితిలో ఉండిపోయింది.

ఆ అబ్బాయి ఒక్క బుగ్గపైనేముద్దులుకురిపిస్తూఉంటే ఆ పిల్ల రెండోబుగ్గ అందించగలిగింది. అంతే అంతకంటే పాపం ఆ పిల్లకూ ఏమీ తెలియలేదు.

అయితే ఆపిల్ల పేరేమిటీ అన్న ఒక్క విషయం చెప్పటం మరిచిపోయాను. ఆ అమ్మాయిపేరు కాంతం.

★